# మిస్సైల్ టెక్నాలజీ కంట్రోల్ రేజిం లో ప్రవేశించిన భారత్

జూన్ 27, 2016

ఈ ఉదయం భారత్ మిస్సైల్ టెక్నాలజీ కంట్రోల్ రేజిం (MTCR) లో చేరినది. ఢిల్లీ లోని ఫ్రాన్స్ మరియు ది నదర్లాండ్స్ ఇంకా లక్జెం బోర్గ్ రాయబార కార్యాలయల ద్వారా ఈ రేజిం లోనికి భారత్ ప్రవేశించుతున్నదన్న నిర్ణయాన్ని పారిస్ లోని MTCR కాంటాక్ట్ పాయింట్ తెలిపారు.

భారత సభ్యత్వాన్ని సమర్ధించిన MTCR భాగస్వామ్యులు 34 మందిలోని ప్రతి ఒక్కరికి భారత్ ధన్యవాదాలు తెలుపుతున్నది. ఈ రేజిం లోకి భారత్ ప్రవేశాన్ని సులభతరం చేసిన MTCR కో=చైర్స్ అయిన ది నదర్లాండ్స్ రాయబారి అంబాసిడర్ పీటర్ దే క్లర్క్ మరియు లక్జెం బోర్గ్ కు చెందినా Mr. రాబర్ట్ స్టెయిన్మెట్జ్ కు కూడా భారత్ ధన్యవాదాలు తెలుపుతుంది. 35 వ సభ్యునిగా ఈ రేజిం లోనికి భారత్ ప్రవేశం అంతర్జాతీయ అణ్వాస్త్ర వ్యాప్తిని నిరోదించే లక్ష్యంలో పరస్పర లాభదాయకంగా వుంటుంది.

న్యూ ఢిల్లీ
జూన్ 27, 2016